RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి63 పేజీలు 04 ఆదివారం 17 ఆగస్టు 2025



# మార్వాడీలు మనలో ఒకరు

మన సాక్షి గొంతుక డెస్క్ రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని అన్నారు. ఇప్పటికే తాను క్షమశిక్షణ కమిటీని ఆదేశించాను.. ముందు రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని చెప్పారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అతి త్వరలోనే రిజర్వేషన్లపై స్పష్టత వస్తుందని చెప్పారు. మార్వాడీలు మనలో ఒకరు.. వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్నారు.

# జనసేనలోకి మాజీ జేడీ రీ ఎంట్రీ..?



మన సాక్షి గొంతుక డెస్క్ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ 2019 ఎన్నికల్లో జనసేన నుంచి విశాఖ ఎంపీగా పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తరువాత కొంత కాలానికి జనసేన వీడారు. 2024 ఎన్నికల ముందు కొత్తగా పార్టీ ఏర్పాటు చేసినా సక్సెస్ కాలేకపోయారు. స్వచ్ఛందంగా పలు అంశాల పైన మాజీ జేడీ స్పందిస్తున్నారు. ఇక, ఇప్పుడు ఒక టీవీ చర్చలో మాజీ జేడీ కీలక వ్యాఖ్యలు చేసారు. పవన్ రాజకీయంగా - పాలనా పరంగా తీసుకుంటున్న నిర్ణయాలను అభినందించారు. పవన్ రాజకీయంగా ఎదుగుతూ 2024 ఎన్నికల్లో గెలిచిన తీరును ప్రశంసించారు. తనకు జనసేన నేతలు ఇప్పటికీ టచ్ లో ఉన్నారని చెప్పుకొచ్చారు. తనకు విశాఖలో పోటీ చేసిన సమయంలో జనసేన వీరమహిళలు, జనసైనికులు మద్దతుగా నిలిచారని..వారిని ఎప్పటికీ మర్చిపోలేనని మాజీ జేడీ పేర్కొన్నారు.

# పాపులర్ అవుతున్న వార్షిక టోల్ పాస్..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆగస్టు 15 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త పాస్ మొదటి రోజునే లక్షలాది మందివినియోగదారులను ఆకర్షించడంఒకరికార్డ్గానిలిచింది.ఎన్‌హెచ్ఏఐ అధికారిక గణాంకాల ప్రకారం, ప్రారంభ రోజునే సాయంత్రం 7 గంటల వరకు 1.4 లక్షల మంది వినియోగదారులు ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నారు. అంతేకాదు, అదే రోజున టోల్ ప్లాజాల్లో 1.39 లక్షల లావాదేవీలు నమోదు కావడం ఈ పాస్ ప్రజాదరణకు నిదర్శనం. దేశ వ్యాప్తంగా ఉన్న టోల్ గేట్ల వద్ద రద్దీ తగ్గించి, సమయాన్ని ఆదా చేయడానికి ఈ వార్షిక పాస్ ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టమైంది.






# సూపర్ సిక్స్ -సూపర్ ఫ్లాప్

## కూటమిపై షర్మిల సెటైర్లు

మన సాక్షి గొంతుక డెస్క్ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల సూపర్ సిక్స్-సూపర్ ఫ్లాప్ అంటూ కౌంటర్ ఇచ్చారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది చంద్రబాబు గారూ అంటూ షర్మిల ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాల్లో ఒక్కరికైనా ఇచ్చారా?, నెలకు రూ.3వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా ?, 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా ?, అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చి కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారని, 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారని షర్మిల విమర్శలు గుప్పించారు.



# నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులే కారణం అని అన్నారు. ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అంతేకానీ ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర?త్వం ఉండదు. నేను ఎవరినీ శత్రువుగా చూడను. నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. '2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014లో ఎంపీగా, 2023 సీఎంగా తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారు'అని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# 13 వేల కోట్లు విరాళంగా ఇచ్చేసిన బిలియనీర్



మన సాక్షి గొంతుక డెస్క్ యాడ్-టెక్ కంపెనీ అయిన యాప్ నెక్సస్ కో ఫౌండర్, మాజీ సీఈఓ అయిన బ్రియాన్ ఓ కెల్లీ తన సంపాదనలో అధిక భాగాన్ని విరాళంగా ప్రకటించారు.ఏకంగా రూ.13వేల కోట్లను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన- టీచర్ పెండ్యాల విమల

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని మోడల్ ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు గ్రామపంచాయతీ కార్యదర్శి కమల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ పెండ్యాల విమల మాట్లాడుతూ ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ హాజరు కావడం జరిగింది. అనంతరం ప్రీస్కూల్ పిల్లలకు బాలకృష్ణుని వేషం వేసి బాలికలకు గొప్ప వేషం వేసి మా పాఠశాలలో పిల్లల చేత కొట్టించడం జరిగిందని అలాగే పిల్లలకు కృష్ణాష్టమి, బృందావనం, కృష్ణుని జననం పై అవగాహన చేయడం జరిగిందని టీచర్ పెండ్యాల వియంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ పెండ్యాల విమల ,అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ ,పంచాయతీ కార్యదర్శి కమల ,ఏఎన్ఎం అన్నపూర్ణ, ఆశ వర్కర్లు జ్యోతి ,స్రవంతి, శిరీష, పుష్ప ,కమిటీ సభ్యులు శారద ,లాస్య ,వనమాల లావణ్య, లక్ష్మి ,గర్భిణీలు, బాలింతలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామం గ్రామంలో పర్యటించిన అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్ ప్రజలకు వివరిస్తూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ,రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ ఆదేశానుసారం గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామాలు గ్రామాల పక్కన ఉన్నటువంటి చెరువులు వాగులు ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సూచన మేరకు అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ పెద్దంపేట గ్రామం రాయదండి శివారు వద్ద ఉన్నటువంటి చెరువు వద్దకు వెళ్లి ఆ పక్కన ఉన్నటువంటి ఇండ్ల వద్ద ఉన్నటువంటి స్థానిక కుటుంబాలకు భారీ వర్షాల కారణంగా ఆతు చెరువు పక్కకు ఎవరు కూడా వెళ్ళవద్దని చేపల కు ఈతకుగాని వాగు పై నుండి బైకులు గాని వెళ్ళరాదని ఇలా వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఇబ్బంది కలవకుండా ఆపద రాకుండా చూసుకోవాలని వివరిస్తూ ఆ గ్రామంలోని ఆ పక్కన ఉన్నటువంటి కాలినివాసుల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను వెంటనే రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయార్షకి చెప్పి వారి సమస్య వెంటనే పరిష్కారం చేస్తానని అంతర్గాంతహసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ పటేల్, డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి ,ఇరిగేషన్ అధికారి సతీష్, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగాఉండాలని



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 16 ఆగష్టు మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అని ఎస్పీ అన్నారు.

## వర్షాల వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 16 హైదరాబాద్ ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ..... గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని అలాగే ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరామని అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర మరియు ఇసుక తీసివేస్తానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాల్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వలదీన్న గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు.

### శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ జన్మదిన సందర్భంగా

## బుక్స్ మరియు బెంచెస్ విద్యార్థులకు అందజేసిన



మన// సాక్షి// గొంతిక //గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.కాంట్రాక్ట్ తేజ గారి మరియు కృపాకర్, శ్రీనివాస్ పేర్ల ఆధ్వర్యంలోరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రముఖ కాంట్రాక్టర్లు తేజ గారు, కృపాకర్ మరియు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఒక అత్యంత మహత్తరమైన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రామగుండం శాసనసభ్యులు, ప్రజాప్రతినిధి మరియు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మక్కాన్ సింగ్ అన్నగారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించబడింది.ఈ సందర్భంగా, ఇందిరా నగర్‌లో ఉన్న పోలీసులు నిర్వహించే పాఠశాల (పోలీస్ స్కూల్) మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ అనే ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు, అత్యవసర అవసరమైన విద్యా సామగ్రి – పాఠశాల బ్యాగులు, కుర్చీలు మరియు బెంచీలు – పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మంది చిన్నారులు తమ విద్యా అభ్యాసాన్ని మరింత ఆత్మవిశ్వాసంతో కొనసాగించేందుకు ప్రోత్సాహం పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీ మహంకాళి స్వామి మాట్లాడుతూ, “ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం. విద్యారంగం అభివృద్ధి చెందితేనే మన దేశ భవిష్యత్తు బలపడుతుంది. పిల్లల ముఖాల్లో చిరునవ్వు కలిగించడమే అసలైన ఆనందం,” అని అన్నారు.అలాగే, ఈ కార్యక్రమంలో పలువురు ప్రాంతీయ నాయకులు, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భవిష్యత్తు మార్గదర్శకులైన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా చేయడంలో తమ పాత్రను పోషించారు.తేజ, కృపాకర్, శ్రీనివాస్ మాట్లాడుతూ, “సమాజం మనకు ఎంతో ఇచ్చింది. ఇప్పుడు సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన సమయం వచ్చింది. మక్కాన్ సింగ్ జన్మదినాన్ని ఈ విధంగా సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం మాకు గౌరవంగా భావిస్తున్నాం,” అని హర్షాతిరేకాల మధ్య తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మానవతా విలువలు, సేవా దృక్పథం, మరియు సమాజం పట్ల ఉన్న బాధ్యతను ప్రజల్లో నాటే ప్రయత్నం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులు వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకొని ఆర్థిక సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన 43,26,500రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు.మధిర,అలినాగారం,అంబరపేట,చిలుకూరు,దెందుకూరు, దిడుగుపాడు,ఖమ్మంపాడు, మడుపల్లి,మహాదేవపురం, మల్లవరం,మాటూరుపేట, మాటూరు,నాగవరప్పాడు, రాయపట్నం,రొంపిమల,సిరిపురం, తొర్లపాడు,వంగవీడు,గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 43,26,500 రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్,బాణావత్ వెంకటరమణ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,బండారి నరసింహారావు,నాగబోయిన రామారావు,సామినేని రామనాథం,కోటా డేవిడ్, మైలవరపు చక్రి,మోదుగు బాబు, గద్దల విజయ్,హనుమంతరావు, గొల్లమందల శీను,ఎకిటాల కృష్ణారావు,కరివేద రాంబాబు, నకరికంటి గోవింద్,ఓబుల్ లక్ష్మారెడ్డి,మైలవరపు లక్ష్మీ స్వాతి, కోమాకుల రమ,బాహటం వనజ,గద్దల రూతమ్మ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 నుంచి కేరళలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేరళలోని త్రివేంద్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు వల్లాల జగన్ తెలిపారు.ఈనెల 19న త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ప్రారంభమయ్యే ఈ సమావేశాలు 21వ తేదీ సాయంత్రం ముగుస్తాయని అన్నారు.ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారని తెలిపారు.ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం,అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన,20, 21తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా సమావేశాలకు హాజరవుతారని,తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తరపున తనతో పాటు ఐఎఫ్ డబ్ల్యూ జె కార్యదర్శి పులిపలుపుల ఆనందం,రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాబు రావ్ తో పాటు 20 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా పాల్గొంటారని తెలిపారు.తెలంగాణ వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్ రావు,కోశాధికారి పి.శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు సీనియర్ జర్నలిస్టులు ఉడయవర్లు,నందిరాజు రాధాకృష్ణ తదితరులు ఈ సమావేశాల్లో ప్రతినిధులుగా పాల్గొంటారని వివరించారు.ప్రత్యేక అతిథులుగా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు,ఆ రాష్ట్ర మీడియా అకాడమి ఛైర్మన్, ఎంపీలు,ప్రతిపక్ష నేతలు హాజరవుతారని అన్నారు.రెండు రోజుల ప్రతినిధుల సమావేశాల్లో జర్నలిస్టుల జాతీయ పెన్షన్ పథకం,ఆరోగ్య సంరక్షణ,భీమా రక్షణ,జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు,రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మాణాలతో కూడిన జాతీయ కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసి,అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే






మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// రామగుండం నియోజకవర్గం.లబ్ధిదారులకు చెక్కులు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కుందనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి ఐదుగురికి, షాదీ ముబారక్ ఇద్దరికీ, తెల్ల రేషన్ కార్డులు 25 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకోట్లాది రూపాయల వ్యయంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు ప్రధానంగా గ్రామంలో స్ట్రీట్ లైట్స్, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు అభివృద్ధి పనులతో పాటు ఐదు లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపడతామని అన్నారు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారుసీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేదలకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తుందని అన్నారు ఎక్కడ ఎవరికీ ఇబ్బందులు వచ్చిన వెంటనే ప్రభుత్వ అధికారులు, తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు కార్యక్రమంలో మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్దంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 32 మంది పేదలకు తెల్ల రేషన్ కార్డులు, ఐదుగురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానమని అన్నారు. తాగు సాగునీరు రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేందుకే ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ముర్మూర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి ఎండిన భూములను సాగునీటితో కళకళలాడే విధంగా చేశామన్నారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీపాద రావు అట్లూరి లక్ష్మణ్ కుమార్ తదితర మంత్రివర్గంతో గ్రామీణ ప్రాంతాల్లో మరింత అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సుమారు మూడు కోట్ల నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు మాటల గారెడీలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. అది మాటల ప్రభుత్వమైతే...సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు ఎమ్మార్వో, రవీందర్.కాంగ్రెస్ నాయకులు మార్కెట్ చైర్మన్ గద్దం తిరుపతి. పెండ్యాల మహేష్ గంగాధరి రమేష్ ఉరుమెట్ల రాజలింగం కాంతాల శ్రీనివాస్ రెడ్డి ప్రజాప్రతినిధులు ఉన్నారు


## ఖాకీ చొక్కా వెనక కాఠిన్యమే కాదు,కరుణ కూడా ఉంటుందని మరోసారి నిరూపించిన రామకృష్ణాపూర్ పోలీసులు.

### ప్రాణాలకు తెగించి మూగజీవాలను కాపాడిన రామకృష్ణాపూర్ హెడ్ కానిస్టేబుల్ జంగు.




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 16.ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నుండి ప్రజలను సురక్షిత%శీ%గా ఉంచాలని రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ అంబార్ కిషోర్ ఝా ఐ.పీ.యస్ ( డి ఐ జి), ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్. ఐపీస్. ఉత్తర్వులు ప్రకారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి ప్రత్యేక్ష పర్యవేక్షణలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ వారి సిబ్బంది వర్షాల భారీ నుండి ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు సిద్దమయ్యారు.శుక్రవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల వలన రామకృష్ణాపూర్ పట్టణంలో గల కాలువలు, చుట్టు పక్కన గల వాగులు,వంకలు పొంగిపోర్లుతుండగా, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ సిబ్బంది అందరు రాత్రి నుండి విరామం లేకుండా పట్టణంలో గల ప్రతి కాలనీలకు వెళ్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలు వరద బారినపడకుండా సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టారు. పోలీసులు వర్షంలో సైతం గస్తీ తిరుగుతూ ప్రతిక్షణం వరద సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేసారు.అయితే గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఆర్కె 1 సమీపంలో గల పాలవాగు పొంగి పొర్లుతుండటం వలన పాలవాగుకు అనుకోని ఉన్నటువంటి ఒక వ్యవసాయ భూమిలో దాని యాజమాని పశువుల కోసం ఏర్పాటు చేసుకున్నా పశువుల కొట్టం వరదలో చిక్కుకుపోయి అందులో ఉన్న ఆవులు, మేకల అర్ధానాదాలు విన్నవారు వెంటనే రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ కి సమాచారం అందించగా, వెంటనే స్పందించిన ఎస్సై తన పోలీస్ స్టేషన్ లోని హెడ్ కానిస్టేబుల్ జంగుకు ప్రమాద పరిస్థితినీ తెలిపి పశువులను కాపాడాలని ఆదేశించారు. ఎస్సై ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ జంగు ఆ మూగజీవాల అర్ధనాదాలకు చలించి ఒక్క క్షణం కూడ ఆలోచించకుండా తన ప్రాణాలను సైతం లెక్కచేయ్యకుండా అంతటి భారీ వర్షంలో వరద ఉదృతిలో కూడ కేవలం ఒక కర్ర సహాయంతో ఈదుకుంటూ వెళ్లి మూగజీవాలున్నా కొట్టం వద్దకు చేరుకొని, వరదలో కొట్టుకుపోయే స్థితిలో ఉన్న మూగజీవులను రక్షి%శీ%చాడు.ఈ సంఘటన చూసిన ప్రతి ఒక్కరు సరిగ్గా కృష్ణాష్టమి రోజునే కృష్ణుడికి ప్రీతిపాత్రమైన గోవులను, మూగజీవులను సాక్షాత్తు అ కృష్ణుడే హెడ్ కానిస్టేబుల్ జంగు రూపంలో వచ్చి కాపాడాడు అనీ పలువురు జంగు ధైర్యాన్ని కొనియాడారు.సంఘటన వివరాలు చరవాణి ద్వారా తెలుసుకునీ వరదలో చిక్కుకున్న మూగజీవాలను తన ప్రాణాలకు తెగించి కాపాడిన రామకృష్ణాపూర్ హెడ్ కానిస్టేబుల్ జంగు, వెంకటేశ్వర్ల ను సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ఎస్సై రాజశేఖర్ ను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## సప్తగిరి కాలనీ ముప్పు ప్రాంతానికి పరిశీలించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// రామగుండం గోదావరిఖనికార్పొరేషన్ పరిధిసప్తగిరి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేసి ప్రజల వర్షాకాలం గోసను దూరం చేసిన గౌరవ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ అభివృద్ధి చేయడమే నా ధ్యేయం అంటున్నారు రాజన్న అభివృద్ధిలోతట్టు ప్రాంతాలను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తీవ్ర వర్షంలోనూ ప్రజలను కలిసిన ఎమ్మెల్యే.టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు మభ్యపెట్టి వాన కాలంలో ఇక్కడి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురిచేసిన విషయం గుర్తుచేసిన ఎమ్మెల్యే ఠాగూర్ గోదావరిఖని: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈరోజు శనివారం తెల్లవారుజాము నుంచి తీవ్రస్థాయిలో వర్షం కురుస్తుంది. అయినప్పటికీ శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి లోతట్టు ప్రాంతాలకు స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారుఅలాగే సంబంధిత కార్పొరేషన్ అధికారులను కూడా స్వయంగా పిలిపించారు. గోదావరిఖని పట్టణంలోని సప్తగిరి కాలనీ, పరిసర ప్రాంతాలలో పరిస్థితిని పరిశీలించి అక్కడి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రధాన డ్రైనేజీలను ఆయన పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు వరద నీరు మురికి కాలువల నుంచి వెళ్తుండడంతో లోతట్టు ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం లేదని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి వాన కాలంలో ఇక్కడి ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసిన విషయం గుర్తు చేశారు. వర్షాకాలం వచ్చిందంటే ఏకంగా పడవలు వేసుకొని ప్రజలను... వారి ఆస్తులను కాపాడే పరిస్థితి ఉండేదని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్రధాన నాలా లను నిర్మించడం వల్ల వాటిని ఆనుకొని ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు వారిని కాపాడడమే కాకుండా... అలాంటి పరిస్థితులు రాకుండా ప్రజలకు ముందస్తు చర్యలను చేపట్టడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆయన వెంట అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.వర్షాకాలం ముగిసే వరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా కార్పొరేషన్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపికైన అఖిల్



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన వేల్పుల అఖిల్ఎస్ జి ఎఫ్ ఐ తరపున సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 15 బాలుర వాలీబాల్ జిల్లా జట్టుకు మధిర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వేల్పుల అఖిల్ ఎంపికై,హైదరాబాదు సరూర్ నగర్లో ఈనెల18,19 వాలీబాల్ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఆడనున్నాడని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భీమరాజు మరియు ఉపాధ్యాయ సిబ్బంది అఖిల్ను మరియు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రాయల రవిని ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా జట్ల ఎంపికను డివైఎస్ఓ సునీల్,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చిన్ని ఇతరులు పరిశీలించారు.జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలి



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 15, (మనసాక్షి గొంతుక): కేరళలో రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఆగస్టు 19 నుండి 21వరకు నిర్వహిస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో జగన్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం, అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన, 20, 21తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.




## మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదినం సందర్బంగా మొక్కలు నాటిన జిల్లా మెగాఫ్యాన్స్ అధ్యక్షులు

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 విజయభాస్కర్ఈనెల ఆగస్టు 22నా డాపద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిలిజన్మదిన సందర్భంగా గద్వాల పట్టణంలోని పిల్లిగుండ్ల ముడుపుల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ముందుగా మెగాస్టార్ చిరంజీవి గారి పేరు మీద ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించి దేవస్థానం చుట్టుపక్కల మరియు మరియు ఖాళీ ప్రదేశాలలో జోగులాంబ గద్వాల జిల్లా మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు బోయ జమ్మన్న గారి అధర్వంలో జిల్లా మెగాఫ్యాన్స్ జనసేన నాయకులు కలిసి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరిగింది. ఈ సందర్బంగా ప్రతి ఒక్క మెగాస్టార్ అభిమాని మనకోసం మన భవిష్యత్తు కోసం బాధ్యతగా ఒక మొక్కను నాటుదాం ఊరంతా పచ్చదనం నింపుదాం బోయ జమ్మన్న మెగా అభిమానులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు జనసేన సిద్దు అంజి పెయింటర్ రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల నుండి కోతుల బెడద




మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 విజయ భాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామంలో జంగి లమ్మ అనే వ్యక్తికి నేడు కోతి వాళ్ళ స్వ గృహం దగ్గర ఆమెను కోతి కరచింది. ఈ కోతుల బెడద మూడు సంవత్స రాల నుండి ఈ గ్రామంలో ఉండే ప్రజలను అలాగే వారి ఇండ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు.



ఈ విషయంపై సంబంధించిన మూడు సంవత్సరాల నుండి గ్రామానికి సంబంధించిన అధికారికి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. వెంటనే ఈ కోతుల బెడద నివారించాలని గ్రామ ప్రజలు సంబంధించిన అధికారులను కోరారు.

## కృష్ణుని వేషాధరణ రిత్విక్ కుమార్



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 విజయభాస్కర్ కృష్ణాష్టమి సందర్భంగా చిన్న శిశువులను అలంకరించడం ఒక మంచి సౌందర్యం అలాగే అల్లరి మూకల అల్లరి చేసే ముద్దు పలుకుల మురళి కృష్ణ శిశువులను ఉ తేజం పరచడమే ఒక మంచి కృష్ణాష్టమి మంచి పతిక అన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయుని సత్కరించిన ఉపాధ్యాయ బృందం.

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 విజయ భాస్కర్ గద్వాల గురుకుల ఉపాధ్యాయుడు క్రిష్ణ జోగులాంబ జోనల్ లెవెల్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక అవడం పట్ల గద్వాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే.రాజు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం నాడు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన కృష్ణ పి జి టి బయో సైన్స్ టీచర్ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. టీచింగ్లో అతడు చేసిన నిరంతర కృషి అతని ఉన్నత స్థానానికి తీసుకె ళ్లిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ అతడిని కొనియాడారు. విద్యార్థులు అతనిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.




## ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి వేడుకలు

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి : మంచిర్యాల జిల్లా మందమర్రిచెన్నూరు నియోజకవర్గం మందమర్రి పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గమ్మ అశోక్ పాల్గొని వాజ్పేయి చేసిన సేవలను గుర్తు చేశారు పోఖ్రాన్ అను పరీక్షలను వాజ్పేయి కాలంలోనే విజయవంతంగా నిర్వహించారు అలాగే భారత దేశంలోని ప్రతి గ్రామానికి రోడ్డు ఉండాలని అటల్ బిహారీ వాజ్పేయి గ్రామీణ సడక్ యోజన ద్వారా దేశంలో ఉన్న అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేసిరని మన దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఎన్నో గౌరవ పురస్కారాలలో1992లో పద్మవిభూషణ్ మరియు 2017లో భారతరత్న పురస్కాలతో సత్కరించారని ఆయన కాలంలోనే పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయవంతంగా పూర్తి చేశారని అదేవిధంగా పాకిస్తాన్ భారతదేశం రెండు స్నేహపూర్వకంగా ఉండాలని లాహెూర్ బస్సు యాత్ర అని ప్రారంభించారని ఆయనకు అజాతశత్రువు అనే పేరు ఉండేదని ప్రతిపక్షాల్లో ఉన్న సభ్యులు కూడా ఆయానని అభినందించారని అందరితో కలివిడిగా ఉండడం వల్ల ఆయనకు ఆ బిరుదు వచ్చింది నేటి యువత ఆయన యొక్క జీవితాల్లోని సందర్భాలను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి సేవ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చప్పిడి నరేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, గసీనియర్ నాయకులు మల్యాల రాజమల్లు,శనిగారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినయ్ పాల్గొన్నారు.

## ఘనంగా కొరివి కృష్ణ స్వామి జయంతి వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా చూడి బజార్లో కృష్ణ స్వామి



ముదిరాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన జాతీయ ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ మరియు సురేష్ ముదిరాజ్ సుదర్శన్ ముదిరాజ్ తుమ్మల రవీందర్ ముదిరాజ్ సామ పృథ్వీరాజ్ ప్రకాష్ ముదిరాజ్ సాయి కిరణ్ ముదిరాజ్ రాజేందర్ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ ముదిరాజ్ సత్యం ముదిరాజ్ అనేకమంది పెద్దలు మరియు కృష్ణ స్వామి ముదిరాజ్ అభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పొట్లకాయల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్ మేయర్ గా పత్రిక విలేకరులుగా ఎంతో పేరు ప్రఖ్యాత సంపాదించి అన్ని బీసీ కులాలను ఒక తాటిపై తెచ్చి బీసీ మహాసభ ఏర్పాటు చేసిన మహనీయుడు కృష్ణ స్వామి ముదిరాజ్ అని ఆయన కొనియాడారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ లో శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అబిడ్స్ లోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని భగవాన్ శ్రీ రాధాకృష్ణ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం ధర్మానికి, నైతికతకు మరియు ప్రజాస్వామ్యానికి నిలువెత్తు ఉదాహరణ అని యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముకేశ్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, భీమ్ రాజ్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, రాజశేఖర్, భువనచందర్, యాతం వెంకటేష్ యాదవ్, నిఖిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం సేవాదళ్ అధ్యక్షునిగా... చెంపంగి మల్లేష్

### రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన చెంపంగి మల్లేష్ ని మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. రాష్ట్ర అధ్యక్షులు విద్యల జితేందర్ ఆధ్వర్యంలో... మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు దెప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క నియామక పత్రం అందజేయడం జరిగింది మల్లేష్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. నియమించిన సందర్భంగా.. మహేశ్వరం మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నా యొక్క బాధ్యతని నిర్వహిస్తానని తెలియజేశారు అతి త్వరలోనే.. గ్రామాల వారిగా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని తెలియజేశారునన్ను నమ్మి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి,డిబిఆర్ కి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా.అంతర్గాంమండలం రాయిదండి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి ఐదుగురికి, షాదీ ముబారక్ ఇద్దరికీ, తెల్ల రేషన్ కార్డులు 20 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు ప్రధానంగా గ్రామంలో స్ట్రీట్ లైట్స్, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు అభివృద్ధి పనులతో పాటు ఐదు లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపడతామని అన్నారు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేదలకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తుందని అన్నారు ఎక్కడ ఎవరికీ ఇబ్బందులు వచ్చిన వెంటనే ప్రభుత్వ అధికారులు, తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు కార్యక్రమంలో మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాయిదండి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 20 మంది పేదలకు తెల్ల రేషన్ కార్డులు, ఐదుగురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానమని అన్నారు. తాగు సాగునీరు రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేందుకే ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ముర్మూర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి ఎండిన భూములను సాగునీటితో కళకళలాడే విధంగా చేశామన్నారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీపాద రావు అట్లూరి లక్ష్మణ్ కుమార్ తదితర మంత్రివర్గంతో గ్రామీణ ప్రాంతాల్లో మరింత అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సుమారు మూడు కోట్ల నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు మాటల గారెడీలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. అది మాటల ప్రభుత్వమైతే...సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, నాయుడ కాంగ్రెస్ మార్కెట్ చైర్మన్ గద్దం తిరుపతి ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ పురిమెట్ల రాయలింగం పాలకుర్తి మాజీ ఎంపీపీ గంగాధర రమేష్ ప్రజాప్రతినిధులు ఉన్నారు

## మృతురాలి కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్)మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి నిన్న ప్రమాదవశాత్తు తన వ్యవసాయం బావిలో జారీ పడి మృతిచెందగా,శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యక లక్ష్మణ్ ,సంత ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మన సాక్షి గొంతుక: మంచిర్యాల జిల్లావాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ విషయంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 15.6 టి.ఎం.సి. నీరు ఉందని, ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టి.ఎం.సి. నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా సిబ్బందితో కొండగట్టు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ డి ఆర్ పి గా బండ శాంకరి

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిరియల్‌లికాసిపేట్‌మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండల డి.ఆర్.పి గా విధులు నిర్వహిస్తున్న బండ శాంకరి ఉత్తమ డి. ఆర్.పి గా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తెలంగాణ కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, డీసీపీ ఎంగడి భాస్కర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలాన్ని 100 రోజుల్లో 100% అక్షరాస్యత మండలంగా తీర్చి దిద్దేందుకు గాను విశేష కృషి చేసినందుకుగాను జిల్లా వయోజన విద్యాశాఖ ద్వారా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ డి.ఆర్.పి గా ఎంపికైన బండ శాంకరి ని పలువురు అభినందించారు. ఈసందర్భంగా ఉత్తమ డి ఆర్ పి గా ఎంపికైన బండ శాంకరి మాట్లాడుతూ కాసిపేట మండలాన్ని వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చి దిద్దేందుకు సహకరించిన జిల్లా వయోజన విద్యాశాఖ జిల్లా అధికారి అజ్మీరా పురుషోత్తమ్ నాయక్ కి కాసిపేట మండల అధికారులకు, వాలంటీర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా కవి స్వామి రావు అస్తమయం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 16



హైదరాబాద్ దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రజాకవి కళాకారుడు రచయిత వక్త నర్సంపేట విద్యా సంస్థ వ్యవస్థాపకులు మాజీ అధ్యాపకులు మంచి పేరు సంపాదించిన కళాకారుడు ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థులకు చేయూతను అందించి విద్యావంతులుగా సమాజ సేవకులుగా తీర్చిదిద్దినటువంటి గడ్డమీద స్వామి రావు ఆగస్టు 16 ఉదయం స్వర్గస్తులైనారు. ఈ కళాకారుడి మృతి చెందినట్లు తెలుసుకున్న వరంగల్ హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు అతని అభిమానులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ విషయమై స్పందిస్తూ గడ్డమీది కృష్ణమూర్తి గడ్డమీది రాజు మాట్లాడుతూ ప్రజా కవి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ శ్రమించిన జీవి విద్యాసంస్థ వ్యవస్థాపకులు ఒక అధ్యాపకుడైన కళాకారుడు ఎంతో మంది విద్యార్థుల కు మార్గదర్శకం చూపించిన మహోన్నత వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. భౌతికంగా మా మధ్య లేకున్నా కూడా ప్రజల మనసుల్లో పేద విద్యార్థుల హృదయాల్లో కొలువై ఉంటాడని గడ్డమీద కృష్ణమూర్తి గడ్డమీద రాజు మీడియాకు తెలిపారు. మరో విద్యార్థి నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆయన నాకు కేవలం బాబాయ్ మాత్రమే కాదు తెలుగు భాష చిత్రలేఖనం జానపద నృత్యం పట్ల ప్రేమ ఫలాలు రేకెత్తించిన తొలి గురువని ఆయన లండన్ నుండి మీడియాకు ఫోన్ చేసి చెప్పారు. ఏది ఏమైనా ప్రజాకవి ప్రజల పట్ల అతను చూపిన ప్రేమ పేద విద్యార్థులకు అభ్యున్నతికై అతను పోరాడిన ప్రేరణ మార్గదర్శనం ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో చిరుకొలువై ఉంటుందని సత్యం.

## అటల్ బిహారీ వాజపేయి సేవలు మరువలేనివి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి)

భారతరత్న, పద్మ విభూషణ్, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లీలావతి భయానంద్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు అటల్ బిహారీ వాజపేయి పేరు నిలిచే ఉంటుంది. పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ళ రాములు గౌడ్ మాట్లాడుతూ వాజపేయి నిజమైన దేశభక్తుడు. ఆయన మనసులో ఎల్లప్పుడూ పేదల పట్ల ప్రేమ, సేవ ఉండేది. మంచితనమే ఆయన శక్తి. కష్టమైన సమస్యలు వచ్చినా శాంతంగా, సహనంతో పరిష్కరించేవారు. మంచి పాలన ఎలా ఉండాలో చూపించిన నాయకుడు ఆయన. అందుకే అందరూ ఆయనను ఇష్టపడ్డారు, గౌరవించారు" అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి వర్ధంతి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 16. మందమర్రి పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గమ్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాజ్పేయి చేసిన సేవలను గుర్తు చేశారు. పొఖ్రాన్ అను పరీక్షలను వాజ్పేయి కాలంలోనే విజయవంతంగా నిర్వహించారన్నారు. భారత దేశంలోని ప్రతి గ్రామానికి రోడ్డు ఉండాలని అటల్ బిహారీ వాజ్పేయి గ్రామీణ సడక్ యోజన ద్వారా దేశంలో ఉన్న అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేసారన్నారు. మన దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి1992లో పద్మవిభూషణ్, 2017లో భారతరత్న పురస్కాలతో సత్కరించారని తెలిపారు. వాజ్పాయ్ కాలంలోనే పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయవంతంగా పూర్తి చేశారన్నారు. పాకిస్తాన్ భారతదేశం రెండు స్నేహపూర్వకంగా ఉండాలని లాహోర్ బస్సు యాత్రని ప్రారంభించారన్నారు. ఆయనకు అజాతశత్రువు అనే పేరు ఉండేదన్నారు. ప్రతిపక్షాల్లో ఉన్న సభ్యులు ఆయనని అభినందించే వారన్నారు. ఆయన అందరితో కలివిడిగా ఉండడం వల్ల ఆయనకు ఆ బిరుదు వచ్చిందన్నారు. నేటి యువత ఆయన జీవితం లో ని సందర్భాలను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చప్పిడి నరేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, సీనియర్ నాయకులు మల్యాల రాజమల్లు, శనిగారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినయ్ పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి

### -గజమాలతో సత్కరించిన బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు హరిదీప్ రెడ్డి



ఆగస్టు 16 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తాజా మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,మాజీ ఎంపిటిసి సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు అరుణ,మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,బిఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,బిఆర్ ఎస్ వి చంతన్ రాజు,స్టూడెంట్ మండల అధ్యక్షులు నాగరాజు,ఆలేర్ నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,

## ఘనంగా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలో పలు గ్రామాలలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. పలు గ్రామాలలో సాయంత్రం సమయంలో యువకులు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొనే యువకులు ఉదయం నుండి ఉపవాస%శీ% ఉండి సాయంత్రం కార్యక్రమం అనంతర%శీ% దేవుని కాడికి తీసుకువచ్చిన తీర్థ ప్రసాదాలను స్వీకరించి తధానంతరం అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదల పంపిణీ చేయడం జరిగింది.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డి




ఆగస్టు 16 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలం పుల్లాయి గూడెం ప్రాంత నివాసి అయిన తడిసిన మల్లారెడ్డినియాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో,జిల్లా కార్యదర్శి గా మల్లారెడ్డి ని నియమిస్తూ నియామక పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్,ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాపైన నమ్మకం తో జిల్లా కమిటీ లో చోటు కల్పించిన జిల్లా అధ్యక్షునికి ధన్యవాదాలు చెప్పారు,అదే విధంగా పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి పనిచేస్తానని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సహాయపడతానని అన్నారు,నేను అంతటి సమర్ధుడనని నాపై నమ్మకంతో నియామకం కి సహకరించిన జిల్లా ,రాష్ట్ర, మండల నాయకులు కి ధన్యవాదాలు తెలియచేసారు,ఇలాగే అంచలంచలుగా ఎదిగి సొంత ఊరికి జిల్లా ప్రజలకు నిరంతరం ప్రజల సేవ చేస్తూ ఉండాలని పలువురు అభినందనలు తెలియజేశారు,

## పెయింటర్లకు అవగాహన సదస్సు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజురాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సిరి ట్రేడర్స్ యజమాని ఆది లక్ష్మణ్ ఆధ్వర్యంలో జె ఎస్ డబ్ల్యు పెయింట్స్ వారిచే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్స్ కు స్థానిక దత్త సాయి గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జె ఎస్ డబ్ల్యు పెయింట్స్ ప్రతినిధి ప్రణీత్ మాట్లాడుతూ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పెయింట్స్ వాడకంలో మెలుకువలను వివరించారు. కంపెనీ ద్వారా పెయింటర్లకు వచ్చే స్కీములను,



వివిధ రకాల రంగుల నాణ్యతకు, మన్నిక, దీర్ఘ కాలికత కు సంబంధించిన విషయాలను గురించి చెప్పారు. వినియోగదారులతో రంగుల ఎంపిక, నాణ్యత వంటి విషయాలను ఎలా వివరించాలో తెలియచెప్పారు. జెఎస్డబ్ల్యు పెయింట్స్ ద్వారా నెల,త్రైమాసిక, వార్షిక పథకాల ను చెప్పారు. అనంతరం సిరి ట్రేడర్స్ ప్రోప్రైటర్ ఆది లక్ష్మణ్ మాట్లాడుతూ జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పాయింట్స్ రూపంలో మంచి బహుమతులను పొందే అవకాశం ఉందని, పెయింటర్ తనకు రోజువారి కూలీ ద్వారానే వచ్చే డబ్బులు కాకుండా ఈ పాయింట్స్ ను ఉపయోగించుకొని ఇంకా ఎక్కువ డబ్బులు పొందవచ్చునని ఈ అవకాశాన్ని అతి పెయింటర్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పెయింటర్స్ ఈ పెయింట్స్ ను వినియోగించడంలో తమ అనుభవాలను వివరించారు.కార్యక్రమం అనంతరం పెయింటర్స్ కి గొడుగుల వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ ప్రతినిధి ప్రణీత్, ముస్తాబాద్ జెఎస్డబ్ల్యూ డీలర్ ఆదిలక్ష్మి సురేష్ తాటకర్ల వేణు అనమేని నవీన్ మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు



## వరద ఉధృతిని పరిశీలించిన మధిర తాసిల్దార్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం చిలుకూరు సమీపంలో ఉన్న కట్టలేరు,వైరా నది సంగమం వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు,మండల అభివృద్ధి అధికారి బొడ్డు వెంకటేశ్వర్లు,ఎంపిఓ టివియల్ఎన్ శాస్త్రి,గ్రామ కార్యదర్శి మరీధు కొండలరావు,మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ,మాజీ వార్డ్ మెంబర్ సాకి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



మన సాక్షి గొంతుక చేగుంట ప్రతినిధి స్టాలిన్ నర్సింలు మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణవేణి పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి శ్రీకృష్ణుడు రాధాగోపిక వేశాధారణతో పిల్లలను ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ మా పాఠ శాలలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఉట్టి కొట్టుడు, శ్రీకృష్ణ గోపిక వేషాధారనా తో పిల్లలను అలంకరించడం జరుగుతుంద ని. ఇక్కడ ఉన్న చిన్న చిన్న పిల్లలతో ఇలా చేయించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉన్న పిల్లలు అందరూ ఈ పండుగ వచ్చిందంటే చాలా ఎంజాయ్ చేస్తారు. మా పిల్లల కోరిక మేరకు తల్లిదండ్రులు కూడా మాకు సపోర్ట్ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజు, రేణుక, లింగమూర్తి, ప్రిన్సిపల్ రామకృష్ణన్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.





# యూరియా కోసం బార్లు తీరిన రైతులు



మన సాక్షి గొంతుక చేగుంట/ ప్రతినిధి స్టాలిన్ నర్సింలు మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రంలో యూరియా తిప్పలు తప్పడం లేదు. వానకాలం పంటలు సాగు చేసిన రైతులు యూరియా ఎరువు కోసం అవస్థలు పడుతున్నారు. సమృద్ధిగా ఎరువులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటల నుండి యూరియా ఎరువు కోసము ఎదురు చూస్తున్నాము కానీ యూరియా బస్తాలు అందడం లేదు అని, యూరియా బస్తాలు అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని చెప్తున్నారు. శనివారం రోజున శ్రీ ఆంజనేయ రైతు సేవా కేంద్రం దగ్గర రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్యూలైన్లు కట్టారు. అయినా కానీ రైతులకు ఒకటి లేదా రెండు బస్తాలు చొప్పున కొంతమంది రైతులకు మాత్రమే అందాయి. యూరియా బస్తాలు అందక ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు తెలిపారు. కొంతమంది రైతులకు అందినా యూరియా బస్తాల ఎరువులు కూడా ఎటు సరిపోని విధంగా ఒకటి లేదా రెండు బస్తాలు అందివ్వడం వల్ల భూమి ఎక్కువ ఉండడం వల్ల ఎటు సరిపోని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం త్వరగా పట్టించుకోని యూరియా బస్తాలు రైతులకు అందజేయాలని రైతులు కోరారు. శ్రీ ఆంజనేయ రైతు సేవా కేంద్రం యజమాని గంప రాజు మాట్లాడుతూ యూరియా బస్తాలు అందక రైతుల ద్వారా రైతు సేవా కేంద్రం యజమానులు మొత్తం చాలా ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. సకాలంలో యూరియా బస్తాలు అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఇరుగు లెనినా

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం వంగవీడు



గ్రామానికి చెందిన ఇరుగు కవిత పుల్లారావు (ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) కుమార్తె ఇరుగు లెనినా మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల(ముసలిమడుగు) మధిర నందు ఇంటర్మీడియట్ చదువుతూ గత సంవత్సరం నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బైపీసీ విభాగంలో కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు గాను 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాలేజీ ప్రిన్సిపల్ చేతుల మీదుగా షీల్డ్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మొదటి ర్యాంక్ సాధించిన లెనినాను కాలేజీ లెక్చరర్లు తన తోటి విద్యార్థినిలు( ఫ్రెండ్స్) తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మోకిల సిఐ వీరబాబు గౌడ్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ లో జరిగిన సమావేశ మందిరంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హిందూ, ముస్లిం మత పెద్దలతో కలిసి పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకులు ప్రతిష్టించేవారు అనుమతి పొందాలన్నారు. మండపాల వద్ద డిజె సౌండ్ లతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. వినాయక ఉత్సవాలపై సిసి నిఘా, వాలంటరీల పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు కోటేశ్వరరావు, పద్మ, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## విజయ గణపతి ఆలయంలో మూడవరోజు ఘనంగా పూజలు



మన సాక్షి గొంతుగా ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 16.రామకృష్ణాపూర్ శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయం లో ధ్వజ సూర్యనారాయణ సంతాన నాగేంద్ర మూషిక వాహన పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం 3వ రోజు ఉదయం 6 గంటల నుండి విజయ గణపతి స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, చండీ పారాయణం, మంటప నిత్య పూజలు 9 గంటలకు భక్తులచే సామూహిక లక్ష్మీ గణపతి నవగ్రహ దుర్గ సూక్త హెూమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు ఏకాదశ రుద్ర హెూమం, స్వామివారికి బిల్వర్చన హారతి, మంత్రపుష్పం, చతుర్వేదసేవలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. యాగ కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు రాజేందర్ శర్మ, సతీష్ శర్మ, రామకృష్ణ శర్మ, సురేష్ శర్మ, వేదపండితులు బ్రహ్మశ్రీ సంతోష్ శర్మ, మందమర్రి గారిచే ఆలయ కమిటీ అధ్యక్షుల వారి నేతృత్వంలో వైభవంగా జరిపించారు.

# మధురనగర్ సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



రంగారెడ్డి టౌన్, ఆగస్టు 18(మన సాక్షి గొంతుక)శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ రోజు మధురనగర్‌లోని సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పండితులు రంగచారి పంతులు, శ్రవణ్ పంతులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీకృష్ణుడి దర్శనం చేసుకున్నారు.తరువాత అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ మనందరికీ ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుంది. కృష్ణుడు ధర్మానికి ప్రతీక. ఆయన బోధనలను మన జీవితంలో ఆచరించాలి. కార్మికుల కుటుంబాలు, సమాజం శాంతి, సౌభాగ్యం, సంతోషాలతో నిండిపోవాలని ఈ సందర్భంగా మనసారా ప్రార్థిస్తున్నాను" అన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

**-తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్- మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు**



ఆగస్టు 16 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అలాగే జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ లుయాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో మాజీ ప్రభుత్వ విప్- తాజా మాజీ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆత్మకూరు మండల యూనియన్ అందరి తరపున ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,



## మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలించిన డీసీపీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, ఆగస్టు 16.భారీ వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపీఎస్ శనివారం పరిశీలించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి మంచిర్యాల్, లక్సెట్టిపేట్ పరిధిలోని రాళ్లవాగు, గంపలపల్లి, కొమ్ముగూడెం గ్రామాలు, గోదావరి పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ తెలిపారు. వర్షాలు, వరద పరిస్థితుల్లో ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే నీటిమునిగే ప్రమాదం ఉన్న కల్వర్టు, వంతెనలు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ రమణమూర్తి, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డ మల్లయ్య గూడలో పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

-అమ్మవారికి ప్రత్యేక పూజలు
-భక్తులను సల్లంగా చూడు తల్లి
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలను భక్తులను సల్లంగా చూడు తల్లి అని వేడుకుంటూ, గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్చన్న జంగయ్య, భూపతి గల్ల మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,



బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అరవింద్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుని సూక్తులే సమాజానికి దిక్సూచి

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// కార్పొరేషన్ ఏరియా ఎన్టిపిసి పట్టణంలోని కృష్ణా నగర్ లో మాతృ మందిరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీకృష్ణుని సూక్తులు సమాజానికి దిక్సూచి లాగా ఉంటాయని భగవద్గీత చదివి పాటిస్తే సమాజం చాలా బాగుంటుందని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి మాతృ మందిరం పాఠశాలలో భావి భారత పౌరులుగా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ పిల్లల్ని క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం అభినందనీయమని శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎంతోమంది చిన్ని శ్రీకృష్ణులు గోపికమ్మలను చూస్తుంటే సంతోషంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ పాటు వారి సతీమణి మనాలి ఠాగూర్ మరియు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాతృ మందిరం పాఠశాల వ్యవస్థాపకులు ఉషారాణి , ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మరియు ఉపాధ్యాయురాలు పిల్లలు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందించిన కొప్పుల హరిదీప్ రెడ్డి



ఆగస్టు 16 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల పరిధిలో కూరెళ్ళ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు,కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత దానశీలి, సహృదయుడు అయిన కొప్పుల హరిదీప్ రెడ్డి మేము కోరగానే ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ విద్యార్థులకు 10,000/- రూపాయల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ ను కూరెళ్ళ మాజి సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య ద్వారా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేయడం జరిగింది,పాఠశాల ప్రధనోపాధ్యాయులు కట్ట రమేష్ మాట్లాడుతూ వారి దానగణాని మా పాఠశాల విద్యార్థులు ఎల్లవేళలా గుర్తుంచు కుంటారని వారికి మా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గడ్డం అశోక్,ఎరుకల స్వామి, భాష బోయిన పద్మ, సంఘబంధం అధ్యక్షులు సారిక,మమత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంతం శ్రీను, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు,

## అండర్ డ్రైనేజీ పనుల వల్ల ప్రజలకు ఇబ్బందులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ అండర్ డ్రైనేజీ వలన ఇబ్బంది పడుతున్న ఎంప్లాయిస్ కాలనీ మొదటి వీధి ప్రజలు వర్షం వల్ల నీరు ఎటువైపు పోయే పరిస్థితి లేక నీరు నిల్వ ఉండటం వలన దోమలు తయారై రోగాల బారిన పడుతున్నారు.వీధి ప్రజలు మరియు రోడ్డు గుంటల వలన వాటర్ క్యాన్లు ఆటోలు మరియు గ్యాస్ ఆటోలు లోపలికి రానందున ఆడవాళ్ళు ఇబ్బంది పడుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు.

## మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం



ఆగస్టు 16 మన సాక్షి గొంతుకలఆత్మకూరు (యం)మండలం మొరిపిరాల గ్రామ మధిర అయిన చిన్నగూడెం లో పంజాల మల్లేష్ గౌడ్ మరణించడం జరిగింది,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి తల్లిదండ్రులకు అందజేయటం జరిగినది,ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ముద్దసాని లక్ష్మీ నారాయణ,నిమ్మల దశరథ మాజీ సర్పంచ్ లు సామ తిర్మల్ రెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి, పంజాల స్వామి, నాయకులు ముప్పిడి రాజయ్య,ఎద్దు స్వామి,పంజాల మల్లయ్య,కొమిరెల్లి సిద్దిరెడ్డి,పన్నాల వెంకట్ నర్సింహారెడ్డి,పన్నాల శ్రీధర్ రెడ్డి పంజాల విజయ్ తదితరులు పాల్గొన్నారు,

# బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్మెట్, మండలాలు. ఇబ్రహీంపట్నం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 44 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్ కోకో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బూడిద రామిరెడ్డి మాట్లాడుతూ. మాదక ద్రవ్యాలు ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ తదితర వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులలో మానసిక శారీరక ఉత్సాహం సమాజంలో వాటి చెడు ఫలితాలపై అవగాహన కల్పించడానికి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. దీనితో పాటు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం డ్రగ్స్ రహితం కావడానికి క్రీడా పోటీలు నిర్వహించామని, ఈ క్రీడా పోటీలకు విచ్చేసిన వెయ్యి మంది విద్యార్థులు 70 మంది ఉపాధ్యాయులు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు 100 మందితో డ్రగ్స్ రహిత ర్యాలీ నిర్వహించి అందరిచే ప్రతిజ్ఞ చేయించారని,బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి తెలియజేశారు. ప్రస్తుత కాలంలో యువతల్లో డ్రగ్స్ వినియోగం ఒక పెద్ద పెనుభూతంగా మారిందని, ఆత్మవిశ్వాస లోపం సరైన మార్గదర్శకత్వం లేకపోవడం స్నేహితులతో కొత్త అనుభవాల కోరిక వంటి కారణాల వలన చాలామంది యువకులు మత్తు పదార్థాలకు ఆకర్షితులై, వారి ఆరోగ్యం విద్య కుటుంబం సమాజంపై దుష్ప్రభావాలకు దారితీస్తుందని, వాటి నుండి తప్పించుకోవడానికి గేమ్స్ ఆడాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ మీద అందరూ జాగ్రత్తతో ఉండాల్సిన అవసరం ఉందని, ఏదైనా చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ప్రభుత్వానికి సహకరించి నివారించడంలో విద్యార్థులు ముందుండాలని, పాఠశాలలో వ్యాసరచన పోటీలు సమాజంలో అవగాహన కల్పించామన్నారు. ఆటలకు సమయం ఇవ్వకపోతే రోగాలకు సమయం ఇవ్వాల్సి వస్తుందని, నేటి పరిస్థితుల దృశ్య ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులని వెలికి తీయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ కిట్ బ్యాగ్ ఫైల్స్ భోజన వసతి కల్పించడం జరిగింది. ఆదివారం బహుమతుల ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీలు, పాల్గొన్న ప్రతి పాఠశాలకు కంప్లిమెంటరీ వాల్ క్లాక్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన ప్రతి విజేతకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, జట్టుకు నగదు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ సూర్యతేజ, నర్సింహారెడ్డి, రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, గోపాల్, శ్రీరామ్ యాదవ్, బోసుపల్లి మోహన్, నరాల అజయ్, నరాల వెంకటేష్,నరాల సురేందర్, బోసి పెల్లి హరి, బోసు పెల్లి వెంకటేష్, ప్రధాన ఉపాధ్యాయులు గిరిధర్, శ్రీనివాసులు,సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్స్ సుశీల, రాజు, పుణ్యశ్రీ, రమేష్, పి ఆర్ టి యు సంఘం అధ్యక్షులు పరమేష్, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యాదగిరి, శ్రీనివాస్, క్రీడ నిర్వాహకులు రంగారెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...




మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 16.ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోల్లం అశోక్ మాట్లాడుతూ.. తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, వివిధ మండల శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు,రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు.ఈ నెల 22, 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, మండల నాయకులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆసరాగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కుటుంబానికి ఆసరాగా నిలిచే వ్యక్తి అకస్మాత్తుగా కన్నుమూస్తే.. ఆ కుటుంబం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని.... ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు.."జాతీయ కుటుంబ ప్రయోజన పథకం " ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ పథకం ద్వారా పేదరికపు గీతకు దిగువన ఉన్న కుటుంబాల్లో.. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఒకేసారి రూ 20 వేలు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.మరణించిన కుటుంబ పెద్ద 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.అట్టి కుటుంబం దారిద్ర్య రేఖ దిగువన ఉండాలి.సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు సంభవించిన... మరణం ఏదైనా.. మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఏ.ఏ.బి.వై/జె.బి.వై/ఆపద్బంధు స్కీం ల లబ్దిదారులు అనర్హులన్నారు.ఈ ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లేదా వృద్ధ తల్లి/తండ్రి లకు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా లో ఈ పథకం అమలుకు క్షేత్ర స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారని,ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తు లను ఆన్లైన్ లో అప్ లోడ్ చేయడం వల్ల,ఇప్పటివరకు 954 మంది దరఖాస్తు లను అప్లోడ్ చేయగా,880 మంది ఈ పథకం ద్వారా 20,000/- లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం పై ప్రజలకు గ్రామ,మండల అధికారులు వివిధ కార్యక్రమాలలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారని... అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకం ద్వారా లబ్ది పొందాలన్నారు.దరఖాస్తులను గ్రామ,మండల స్థాయి అధికారుల ద్వారా సంబంధిత పత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని..ఆమోదం పొందిన తర్వాత.. సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్సైట్లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందన్నారు.నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ద్వారా ఈ పథకానికి కేంద్రం రాష్ట్రాలకు నిధులు అందిస్తోందన్నారు.ఒకేసారి రూ 20 వేల నగదు సహాయం అందించడానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం రూపొందించారని,ఈ పథకాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు.ఈ చెల్లింపు కుటుంబంలోని వితంతువు లేదా అవివాహిత కుమార్తెకు చెందుతుందనిసహాయం చెల్లింపు లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా చేయబడుతుందన్నారు.గృహిణి(హోమ్ మేకర్)గా ఉన్న మహిళ కూడా మరణిస్తే ఈ పథకం ద్వారా సంబంధిత కుటుంబం సాయం పొందవచ్చన్నారు.

# చెన్నూరు మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు అభినందనీయం...



మన సాక్షి గొంతుక/తొర్రూర్ ఆగస్టు 16.చెన్నూరు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని తొరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు, శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్తూరి మల్లేశం, మిట్ట కోల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తిరుపతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలు తెచ్చి తొరూర్ మరియు పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తొర్రూర్ మండలంలో కోర్టు మరియు డిగ్రీ కాలేజ్ సెంట్రల్ లైటింగ్, తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి రైతుల కోసం సబ్ స్టేషన్ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ ,అనుమాండ్ల నరేందర్ రెడ్డి , మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జనగామ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో కృష్ణుడి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలలో శ్రీ కృష్ణుడి రథోత్సవం జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ వరకు సాగింది.ఒగ్గు కళాకారుల నృత్యాలు,మహిళల కోలాటాలతో,బాణాసంచా ధ్వనులతో,అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదంపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పూజలు నిర్వహించారు.చిన్నారులు కృష్ణుడి,గోపికల వేషాధారనతో అలరించారు.కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు.తర్వాత చిన్నారులచే ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర,స్వీట్స్ అందించారు.ఈ సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందచేశారు.చివరగా ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడంలో సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కి,పోలీస్ శాఖ వారికి,ప్రతి యాదవ సభ్యునికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల కమిటీ ముఖ్య నాయకులు కనుగంటి ముత్తయ్య యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం,వారాల రమేష్,తోటకూరి పాండు కృష్ణ,సాధం రాజయ్య,బక్క నాగరాజ్ ,కాస భాస్కర్,మారబోయిన పాండు,సింగారి ప్రశాంత్, బోడ నరేందర్,సంపత్,చౌదరపల్లి శేఖర్,బిక్షపతి,మారబోయిన ప్రకాశ్,శ్రీనివాస్,రవి,సాదం మధు,సతీష్,ప్రభాకర్,రాజు,రవి యాదవ్,లింగయ్య,రాజేష్,రమేష్ మరియు కుల సంఘాల నాయకులు,శ్రీకృష్ణుని భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



ఆగస్టు 16 మనసాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఎం మండల సమావేశంలోప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ దోపిడి రహిత సమాజం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ మోత్కూర్ ప్రాంతీయ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్ల యాదగిరి కోరారు,ఆత్మకూరు లో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రం విడుదలచేశారు,అనంతరంఆయన మాట్లాడుతూ మోత్కూర్,ఆత్మకూర్,గుండల,అడ్డగూడూర్, మండలాల రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 18,19, తేదీలలో మోత్కూర్ లో జరుగుతాయని తెలిపారు,దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్, కార్మికులు పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను,నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని,రైతాంగాన్ని నట్టేట ముంచే 3 నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు,దేశంలో నిరుద్యోగం పేదరికం పెరిగిపోతుందని ఒక వైపు ఉపాధి కూలీలు పని దినాలు తగ్గించడమే కాక బడ్జెట్లో నిధులు కూడా తగ్గించిందని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తున్నయని తెలిపారు, ఉద్యమాలకు కార్యోన్ముఖుల్ని చేసేందుకు సిపిఎం పార్టీ నాయకత్వస్థాయి కార్యకర్తలను నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,ఏ నాగేష్,సామ శ్రీనివాసరెడ్డి సిఐటియు నాయకులు,ముత్యాలు, వెంకట్ రెడ్డి రైతుసంఘం నాయకులు,సంఘ పాక స్వామి మండల కమిటీ సభ్యులు,ఎల్లంకి స్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు,




# గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యం లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం మాట్లాడుతూ గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి ల వద్ద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ప్రజల ప్రాణాలు పోతేనే పట్టించుకుంటాయ అని అన్నారు.స్థానిక కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని పనులు ప్రారంభం అయ్యే విధంగా చూడాలి అని అన్నారు.లేని యెడల జనగామ కలెక్టరేట్ మరియు తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడి చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు.18 వ రోజు దీక్ష లో ఎల్లబోయిన శ్రీశైలం,రావుల రఘు గౌడ్,దడిగే సంపత్,కర్రె కమలాకర్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## 35వ డివిజన్ శానిటరీ జవాన్,ఎలక్ట్రీషియన్ ను సత్కరించిన కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్)::నిన్న జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో 35వ డివిజన్ శానిటరీ జవాన్ మైదం హరిబాబు మరియు పొలాస రాజేష్ ఉత్తమ సేవలకు గాను ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా 35వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అభినందనలు తెలిపి వారి ఇద్దరిని శాలవాతో సన్మానించడం జరిగింది.



# ట్రాక్టర్ ట్రక్కును దొంగలించిన వ్యక్తిని వెంబడించి పట్టుకున్న గోవిందాపురం గ్రామస్తులు

## పట్టుబడ్డ దొంగని చింతకాని ఎస్ఐకి అప్పగించిన గ్రామస్తులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం గోవిందపురం ధరంపురి పుల్లయ్య అనే రైతు ట్రాక్టర్ ట్రక్కు చోరికి గురైంది.వివరాలలోకి వెళితే ఆంధ్ర ప్రాంతం వత్సవాయి మండలం కి చెందిన యువకుడు సుమారు రాత్రి 1 గంట సమయంలో ట్రాక్టర్ ట్రక్కును తీసుకొని వెళ్తున్న సందర్భంలో స్థానికులు గోవిందపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు గమనించి ఆ సమయంలో ట్రాక్టర్ దగ్గర ఉన్నది ఎవరు అని అనుమంచి రైతుకు తెలియజేయగా,రైతు గ్రామస్తులతో కలిసి ట్రాక్టర్ను వెంబడిస్తూ పోలీసులకు సమాచారం అందించగా అలెర్ట్ అయిన చింతకాని ఎస్ ఐ ఎస్.కె నాగులు మీరా తన సిబ్బందితో కలిసి వెంబడించే క్రమంలో ట్రక్కు బోల్తా పడింది స్వల్ప గాయాలతో దొంగ క్రింద పడిపోగా పట్టుకొని చింతకాని పోలీస్ స్టేషన్కి తీసుకెళ్లారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎస్ ఐ నీ అభినందించారు.ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## ఓటు చోరీకి నిరసనగా శంకర్‌పల్లిలో కాంగ్రెస్ ర్యాలీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి)ఓటు చోరీకి నిరసనగా శంకర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ బీమ్ భరత్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి శివసేనారెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జ్ బొంతు రామ్మోహన్, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ కిషన్, పిసిసి వైస్ చైర్మన్ వేణు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి, మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, మాజీ మేయర్ పారిజాతం నరసింహారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై కేసులు పెడుతూ బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోందని నాయకులు ఆరోపించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మొయినాబాద్, నవాబుపేట్ అధ్యక్షులు మానయ్య, వెంకటయ్య, షాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, నర్సింలు, చేవెళ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమ్య, నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 (మనసాక్షి గొంతుక ) : మండలంలోని తాటికొండ గ్రామ అంగన్వాడి సెంటర్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో రాధా కృష్ణుల వేషధారణలో తల్లిదండ్రులు తమ పిల్లలను అలంకరించి తీసుకువచ్చారు. రాధకృష్ణుల వేషధారణలో పలువురు చిన్నారులు పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు. శోభాయమానంగా పండగ వాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేసి ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, అరుణ దేవి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## బురద మయంగా మారిన కొమ్మోని బావి రోడ్డు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి అనుబంధ గ్రామమైన కొమ్మోని బాయి రోడ్డు కురుస్తున్న వర్షాలకు బురద మాయంగా మారింది. వున్నా రోడ్డును బిటి రోడ్ గా మార్చాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, నాయకులు ఎం జంగయ్య గ్రామస్తులతో కలిసి నిరసన చేశారు. శనివారం కొమ్మోని బాయి బర్ల శివయ్య నగర్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పర్యటన చేశారు . ఈ సందర్భంగా పి అంజయ్య మాట్లాడుతూ..రోడ్డు వర్షం వచ్చిందంటే రోడ్ పైన గుంతలల్లో నీళ్లు చేరి రోడ్డు బురదగా మారి ప్రజలకు, వాహనదారులకు, 2 విల్లర్ ,4విల్లర్ కూరగాయలు, పాల బండ్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.నందివనపర్తి గ్రామానికి 3కిలో మీటర్లు ఉన్నా ఈ గ్రామాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోరని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ,సత్యం ,సత్తనారి, కిష్టయ్య ,జంగయ్య ,పెద్దులు ,శాంతి, హైమావతి ,సుశీల ,కల్పనా పార్వతమ్మ ,రాములమ్మ, సుకునమ్మ ,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మ్యాదరి అశోక్ నియామకం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 16 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్ ) జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన మ్యాదరి అశోక్ (న్యాయవాది జగిత్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. గతం లో అశోక్ సతీమణి మ్యాదరి వనిత జగిత్యాల అర్బన్ మండల ఎంపీపీ గా పనిచేసారు. రెండేళ్ల క్రితం అశోక్ తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ అధిష్టానం ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. తనపై నమ్మకం తో జిల్లా పదవిలో నియమించి తన ఎన్నికకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావులకు మ్యాదరి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ ఎన్నిక పట్ల ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సోమన్న సౌడాలమ్మ బోనాల జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

మాజీ ఎంపీటీసీ అరవింద్ నాయక్ అధ్యక్షులు కడారి యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో 18-08-2025 సోమవారం గ్రామంలో జరుగు శ్రీ సోమన్న, సౌడాలమ్మ బోనాల జాతరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యాదవ్ సంఘం



మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని//సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'కొట్టి కొట్టే' కార్యక్రమంలోఏ రామగుండం ఢిల్లీఎస్సీ జాతీయ స్థాయి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, "సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇటువంటి ఉత్సవాలు, ప్రజా కార్యక్రమాలు ఎంతో అవసరం," అని అన్నారు. కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన యాదవ్ సంఘ సభ్యులను ఆయన అభినందించారు.పదివేలకు పైగా భక్తులు, స్థానిక ప్రజలు ఈ వేడుకలో పాల్గొనడం గమనార్హం. రంగురంగుల దుస్తులు, దాండియా నృత్యాలు, భక్తి గీతాలతో ఉత్సవ వాతావరణం మరింత శోభాయమానంగా మారింది.ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు తదితరులు ఉన్నారు